నవతెలంగాణ
ఆదిలాబాద్
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

పేద కుటుంబానికి యువసేన అండ

నవతెలంగాణ-సిరికొండ

కడుపులో పేగుకి ఇన్ఫెక్షన్ సోకడంతో శస్త్ర చికిత్స చేయించుకొని అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన మండల కేంద్రానికి చెందిన కూలీ ఓరగంటి రాములు కుటుంబానికి బుధవారం రూ.6వేలు అందజేసి సిరికొండ యువసేన అండగా నిలిచింది. కూలీకి వెళితే గానీ డొక్కాడని ఆ నిరుపేద కుటుంబాన్ని ఇంకా దాతలు ఆదుకోవాలని యువసేన సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సిరికొండ యువసేన సభ్యులు రుద్రారపు మల్లేష్, ఆశిల దత్తు, గర్షకుర్తి రవి, రుద్రారపు ప్రవీణ్, కత్తెర్ల మహేష్ పాల్గొన్నారు.



15న జిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 15న ఆదిలాబాద్ మండలం అంకోలి జడ్పీ ఉన్నత పాఠశాలలో 14, 17 సంవత్సరాల విభాగం బాల బాలికలకు జిల్లా స్థాయి కుస్తీ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ కాంతారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్ విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు ఉదయం 10గంటలకు పోటీల ఆర్గనైజర్ నాందేవ్‌కు రిపోర్ట్ చేయాలని సూచించారు. ప్రతి పాఠశాల నుండి ఒక వెయిట్ కేటగిరిలో ఒక క్రీడాకారుడు పాల్గొనేలా చూడాలని కోరారు. పోటీలు జరిపే వెయిట్ కేటగిరీలను ఆయన వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులు 16 న నిర్మల్ జిల్లాలో జరిగే జోనల్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.

ఆ 'కోటి' అక్కడే ఆగిపోయింది..!

- ట్రెజరీలోనే నిలిచిపోయిన పరిహారం నిధులు
- వడగండ్లతో నష్టపోయిన రైతులకు దక్కని సాయం
- రెండో విడత పంపిణీపై అధికారుల్లోనూ స్పష్టత కరువు
- జులైలోనూ వరదల కారణంగా వేలాది ఎకరాల్లో నష్టం
- పంటల సర్వే చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

వడగండ్ల వర్షాలతో పంటలు నష్టపోయి కండగండ్లు మిగిలిన రైతులకు ప్రభుత్వ సాయం అందని ద్రాక్షగా మారుతోంది. ఈ ఏడాది ఎండలు మండిపోయిన తరుణంలో మార్చి, ఏప్రిల్‌లో కురిసిన అకాల వర్షాలకు పంటలన్ని అతలాకుతలమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సర్వే చేపట్టిన అధికారులు తొలి విడత మార్చిలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రూ.10వేల చొప్పున అందజేసింది. కానీ ఆ వెంటనే ఏప్రిల్‌లో కురిసిన వడగండ్లతో నష్టపోయిన రైతులకు మాత్రం పరిహారం రావడం లేదు. ప్రభుత్వం రెండో విడత కింద కూడా రూ.కోటి నిధులు విడుదల చేయగా.. ప్రస్తుతం ట్రెజరీలోనే నిలిచిపోవడంతో రైతులకు పరిహారం దక్కడం లేదు. ఈ నిధులకు క్లియరెన్స్ లభించకపోవడంతో నష్టపోయిన రైతుల దరికి చేరడం లేదు. మరోపక్క ఇదే ఏడాది ఖరీఫ్‌లో జులైలో అధిక వర్షాలు కురిసిన వరదలు సంభవించాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కానీ ప్రభుత్వం ఎలాంటి పంటల సర్వే చేయించలేదు. కనీసం రైతులకు పరిహారంపై భరోసా ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రకృతి విపత్తుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం దక్కడం భారంగా మారుతోంది. కష్టపడి అనేక ఆశలతో పంటలు పండిస్తున్న రైతులకు ప్రకృతి విపత్తులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ ఏడాది మార్చిలో ఎండలు మండిపోతున్న తరుణంలో వడగండ్లతో కూడిన అకాల వర్షాలు రావడంతో యాసంగిలో వేసిన మొక్కజొన్న, జొన్న, మిర్చి తదితర పంటలు నేలరాలాయి. ఇది విపత్తు మరువక ముందే ఏప్రిల్‌లో మరోసారి ఈదురుగాలులు, వడగండ్ల వర్షం రావడంతో మరోసారి పంట నష్టం జరిగింది. ఈ క్రమంలో పంటల సర్వే చేయించి నివేదిక అందజేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. రెండు విడతల్లోనూ నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ఆదిలాబాద్ జిల్లాలో తొలి విడత మార్చిలో 1004 ఎకరాల్లో నష్టం జరగ్గా.. 732 మంది రైతులకు ప్రభుత్వం రూ.కోటి నిధులు విడుదల చేసింది. వీటిని అధికారులు రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున పంపిణీ చేశారు. కానీ ఏప్రిల్‌లోనూ సుమారు 1500 ఎకరాలు నష్టపోగా ప్రభుత్వం 1022మంది రైతులకుగాను రూ.1.46 కోట్లు నిధులు విడుదల చేసింది. ఈ నిధులు విడుదల చేసి నెలలు గడుస్తున్నా ట్రెజరీలోనే నిలిచిపోవడంతో రైతులకు దక్కడం లేదు. ప్రభుత్వం నుంచి క్లియరెన్సు రాకపోవడంతో ఆ నిధులు ట్రెజరీలోనే మూలుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నిధులకు ఎప్పటిలోగా క్లియరెన్సు వస్తుందో అధికారులకూ అంతుబట్టడం లేదని తెలుస్తోంది.



నేల వాలిన పంటను చూపిస్తున్న రైతు(ఫైల్)

వరదల నష్టానికి కష్టమే..?

ఈ ఏడాది యాసంగిలోనే కాకుండా ఖరీఫ్‌లోనూ పంటలు నష్టపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జులైలో కురిసిన భారీ వర్షాలకు నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి తీర ప్రాంతాలను ముంచెత్తాయి. పరిసరాల్లోని పంటలన్ని నీటి పాలయ్యాయి. ఇసుక, బురద మేటలు వేయడంతో వేసిన పంటలన్ని నష్టపోయాయి. మళ్లీ మొలకెత్తలేని పరిస్థితి కనిపించింది. ఈ సమయంలో ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 56వేల ఎకరాల్లో పత్తి, సోయా, కంది తదితర పంటలు నష్టపోయాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ప్రభుత్వం నుంచి సర్వేకు ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో అధికారులు సైతం క్షేత్రస్థాయికి వెళ్లలేకపోయారని తెలుస్తోంది. కేవలం కొన్ని ప్రాంతాలను మాత్రమే పరిశీలించి నివేదిక రూపొందించారు. కానీ ఈ నష్టానికి సంబంధించి ప్రభుత్వం పరిహారం విషయమై ఎలాంటి ప్రకటన వెలువడకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

పరిహారం అందించి ఆదుకోవాలి : కల్లెం భోజన్న, రైతు, కుప్టి



యాసంగిలో మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశాను. ఏపుగా పెరిగిన సమయంలో ఒక్కసారిగా వడగండ్ల వర్షం రావడంతో పంటంతా నేలవాలింది. పంట కోసం పెట్టిన పెట్టుబడి మొత్తం వడగండ్లపాలైంది. ప్రభుత్వం రెండో విడత నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందిస్తామని చెప్పింది.కానీ ఇప్పటి వరకు మాకు అందించలేదు. ఇప్పటికైనా దృష్టిసారించి పరిహారం అందించి ఆదుకోవాలి.

ప్రభుత్వం నుంచి క్లియరెన్సు రాలేదు : పుల్లయ్య, జిల్లా వ్యవసాయశాఖాధికారి, ఆదిలాబాద్



జిల్లాలో ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కురిసిన వడగండ్ల వర్షానికి సంబంధించి ప్రభుత్వం పరిహారం విడుదల చేసింది. తొలి విడతలో రూ.కోటి నిధులు అందజేయగా రైతుల ఖాతాల్లో రూ.10వేల చొప్పున జమ చేశాం. రెండో విడతలో మంజూరైన నిధులు ట్రెజరీలో నిలిచిపోయాయి. ప్రభుత్వం నుంచి క్లియరెన్సు రాగానే వాటిని నష్టపోయిన రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-లోకేశ్వరం

పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలానికి చెందిన 73మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రైతువేదికలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు. పేద కుటుంబాలకు పెళ్లి ఖర్చుల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్, ఎంపిపి లలిత భోజన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి, లోకేశ్వరం సర్పంచ్ సౌజన్య కపిల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పుస్పూర్ గ్రామస్తుల సన్మానం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విఠల్‌రెడ్డికి మరోసారి అవకాశం రావడంతో పుస్పూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పుస్పూర్ గ్రామ సర్పంచ్ నర్సన్న, బీఆర్ఎస్ నాయకులు శివన్న, గోపి, లక్ష్మణ్, భోజన్న, మల్లేష్, నర్సయ్య, నవీన్, వీరేష్, రమేష్, యోగి, సాయి, పోతన్న, దుర్వాజీ పాల్గొన్నారు.

ఒంటికాలిపై నిలబడి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె బుధవారంతో పదవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సమ్మె శిబిరం వద్ద ఉద్యోగులు ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినదించారు. ప్రభుత్వ పిఆర్సి ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల నుండి సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.

శ్రమదానంతో సమగ్ర శిక్ష ఉద్యోగల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారంతో సమ్మె 16వ రోజుకు చేరుకుంది. రోజుకో రీతిలో వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. సమ్మె శిబిరం వద్ద నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చీపుర్లు పట్టుకొని రోడ్లు ఊడుస్తూ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. మినిమం టైం పేస్కేల్ కల్పించాలని కోరారు. పది లక్షల జీవితబీమా, ఆరోగ్యబీమా కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు వారాల నుండి సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు.

నేడు జిల్లాకు కర్ణాటక ఎమ్మెల్సీ రాక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కర్ణాటక ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్ ఈ నెల 14న జిల్లా కేంద్రానికి రానున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసేందుకు చిలుకూరి లక్ష్మీ గార్డెన్‌లో 10గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

విద్యా సంస్థలను పొగాకు రహితంగా మార్చాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పొగాకు రహిత విద్యా సంస్థల(టీఓఎఫ్ఈఐ) గుర్తింపు కోసం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా పొగాకు నియంత్రణ బృందం బుధవారం పరిశీలించింది. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థలను పొగాకు రహితంగా మార్చాలనే ఉద్దేశంతో దశల వారీగా విద్యా సంస్థలను పరిశీలించడం జరుగుతోందని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీధర్ మెట్పల్లివార్ అన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మడం, అమ్మించడం, వాడకం చట్ట ప్రకారం నేరమన్నారు. రిమ్స్ వైద్య కళాశాల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల అనేక మానసిక సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల క్యాన్సర్ లాంటి భయంకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవాన్లు, జిల్లా పొగాకు నియంత్రణ విభాగం తనిఖీ బందం సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెట్ నేపథ్యంలో విద్యాసంస్థలకు సెలవు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 15న టిఎస్ టెట్ ఉన్నందున జిల్లా సంబంధిత ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు డీఈఓ ప్రణీత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 14న గురువారం మధ్యాహ్నంతో పాటు 15న శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. సంబంధిత ప్రిన్సిపల్స్, హెడ్ మాస్టర్లు ఈ విషయాన్ని గమనించి తమ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని సూచించారు.

వీహెచ్‌పీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- జైనథ్

వీహెచ్‌పీ జైనథ్ గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బోండ్ల నారాయణ ఆధ్వర్యంలో అధ్యక్షులుగా ముక్కెర లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా జాబు రాజు, పూండ్ర రమేష్‌రెడ్డి, కార్యదర్శిగా సామ అరవింద్‌రెడ్డి, సహ కార్యదర్శిగా కొంగల మహేందర్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. భజరంగ్ దళ్ ప్రముఖ్‌గా సాయికిరణ్, కుంట రవీందర్‌రెడ్డి, గోరక్ష ప్రముఖ్‌గా నారకట్ల విలాస్, టక్కలి నరేందర్‌రెడ్డి, సత్సంగ్ ప్రముఖ్‌గా వెంకట్‌రెడ్డి, చిలుక మహేష్‌ను ప్రకటించారు.

ఓటు హక్కుపై అవగాహనా ర్యాలీలు



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణ, కేజీబీవీ, జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఓటు నమోదు, ఓటు విలువపై ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకొని ఓటు హక్కుని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఓటు వేయడం పౌరులందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ తిరుమల, వివిధ శాఖల అధికారులు, కేజీబీవీపాఠశాల సిబ్బంది, జెడ్పిఎస్ఎస్ పాఠశాల సిబ్బంది, తహసీల్దార్, ఎంపీడీవో మోహన్, ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, సర్పంచ్ విరేష్ కుమార్, ఎంఈఓ కస్తూరి శంకర్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఎస్ఓ అపర్ణ, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఎలిశెట్టి సుదర్శన్, కదారి రఘునాథ్, చెనిగారపు నాగరాజు, తోట లక్ష్మణ్, జితేందర్, తస్లీమా, మాధవి పాల్గొన్నారు.

సారంగాపూర్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల, పాఠశాల విద్యార్థులతో ఓటు హక్కు నమోదుపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డ్స్ పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఉన్న దేశం భారత్ అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు రానున్న ఎన్నికల్లో తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపిడిఓ సరోజ, ఎంపీఓ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కుభీర్ : మండల కేంద్రతో పాటు పార్డి-బి, పల్సి, సోనారి, మలేగాం, గోడపూర్, సౌన తదితర గ్రామాల్లో బుధవారం ఎంపీడీఓ లింబాద్రి, తహసీల్దార్ సోము ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మీరా విజయ్ కుమార్, పుష్పలత రాజేశ్వర్, మహిపాల్‌రెడ్డి, నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, పలువురు కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తలమడుగు : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, ఉమ్డంలోని మహాలక్ష్మి డిగ్రీ కళాశాలల విద్యార్థులకు బుధవారం ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఇచ్చోడ తహసీల్దార్ తుకారాం, తలమడుగు తహసీల్దార్ రాజ్‌మోహన్, తాంసి తహసీల్దార్ లక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు, రమేష్ పాల్గొన్నారు.

కడెం : మండలంలోని లింగాపూర్, కొండుకూర్, అంబారిపేట్ గ్రామాల్లో ఓటు హక్కుపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ వద్ద సమావేశం నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, నమోదు, మార్పులు, చేర్పులు తదితర వాటి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు గొల్ల వేణుగోపాల్, కొప్పుల లక్ష్మీ లచ్చన్న, ఎంపీటీసీ కట్ల సింధుజ సాగర్ పాల్గొన్నారు.



కుభీర్



సారంగాపూర్



కడెం

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ప్రత్యేకమైనదని జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023-లో భాగంగా జిల్లా స్థాయిలో అభివృద్ధి సాధించి ఉత్తమంగా ఎంపికైన గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గాంధీజీ కలల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పల్లె ప్రగతి, హరితహారం, వివిధ సంక్షేమ పథకాల అమలులో సర్పంచులు, అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో పని చేసి మరింత అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ పిఎస్ మాట్లాడుతూ గ్రామపంచాయితీలను జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దాలన్నారు. పల్లె ప్రగతి ద్వారా చేపట్టిన కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని, నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఈ నెల 15 నుండి 17 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ప్రతి గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్త, జడ్పీ సీఈఓ గణపతి, డీపీఓ శ్రీనివాస్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీడీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

అంగన్‌వాడీలకు నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలకు లేబర్ యాక్ట్ ప్రకారం నెల రోజుల ముందే సమ్మె నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోందన్నారు. సెంటర్ల తాళాలు పగలగొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో భాగంగా 14న సీడీపీఓ కార్యాలయం ముందు ధర్నాలు, 16న ఎమ్మెల్యే ఇంటి ముట్టడి చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజమణి, లలిత, మండల నాయకులు, భాగ్య, కమల, వెంకటలక్ష్మి, పద్మ, సునీత పాల్గొన్నారు.

బాసర : అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారంతో మూడో రోజుకు చేరుకుంది. బుధవారం సమ్మెకు బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి పాండే, జిల్లా అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు నెలకు రూ.26వేల వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, బిజెపి మండల అధ్యక్షుడు లస్మారెడ్డి, కిషోర్ దేశాయ్, సాయినాథ్, బిద్దూర్ రమేష్, రాజు పాల్గొన్నారు

ఇంద్రవెల్లి : ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అంగన్‌వాడీ సంఘం నాయకురాలు సుభద్ర అన్నారు. బుధవారం మూడవ రోజు చెవుల్లో పువ్వులతో నిరసన తెలిపారు.

నార్నూర్ : అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కొట్నాక్ సక్కు డిమాండ్ చేశారు. బుధవారం గాదిగూడ మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలకు నెలకు రూ.26వేలు ఇవ్వాలన్నారు. మద్దతు తెలిపిన వారిలో టిఏవిఎస్ నాయకులు కుర్సెంగ సురేష్, కొడప ఇస్రు ఉన్నారు.

యావత్మాల్ పోలీస్ అధికారులతో బార్డర్ సమావేశం



ఆదిలాబాద్‌టౌన్ : రానున్న ఎన్నికలను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛ వాతావరణంలో పరస్పర సహకారంతో నిర్వహించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యావత్మాల్ జిల్లా కేంద్రంలో మహారాష్ట్ర, తెలంగాణకు చెందిన బార్డర్ పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది కలిసి బార్డర్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సరిహద్దు మార్గంలో సమాచార వ్యూహం అమలు చేయడానికి సరిహద్దు పోలీసులు సంసిద్ధం కావాలని నిర్ణయించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రెండు నెలల ముందు నుండి ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా ఎన్నికల నియమావళిలో తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ అందించనున్నారు. సరిహద్దు గుండా అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గదర్శనం చేసేందుకు మూడు అంచెల్లో అధికారులకు బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించారు. మావోయిస్టులను జిల్లాలోనికి రానివ్వకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం కూంబింగ్ చేస్తూ నిలువరించే బహుముఖ వ్యూహం రచించాలని పేర్కొన్నారు. సమావేశంలో యావత్మల్ ఎస్పీ డా.పవన్ బన్సుద్, ఆదిలాబాద్ డీఎస్పీ ఉమేందర్, డిసిఆర్బి డిఎస్పి సిహెచ్ శ్రీనివాస్, మహారాష్ట్ర డిఎస్పి జగదీష్, మహారాష్ట్ర స్పెషల్ బ్రాంచ్ సిఐ సౌనోమే, యావత్మాల్ ఏపీఐ వినోద్ చౌహన్, జైనథ్ సిఐ నరేష్, ఎస్సై పురుషోత్తం, భీంపూర్ ఎస్సై లాల్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

గోదావరి ప్రవాహంలో చిక్కిన పశువుల కాపరులు

- ఒడ్డుకు చేర్చిన పోలీస్ సిబ్బంది

నవతెలంగాణ-లక్ష్మణచాంద



గోదావరి ప్రవాహంలో పశువుల కాపారులు చిక్కిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికెళ్లి కాపరులను ఒడ్డుకు చేర్చారు. మంగళవారం గొర్రెలు మేపడానికి నదిలో గల పచ్చిక ప్రదేశానికి గ్రామ కాపరులు గుగ్లోత్ లాలు, కందకూరు ముత్తెన్న వెళ్లారు. కురుస్తున్న వర్షాలతో ఎగువ నుంచి వరద నీరు గోదావరిలో వచ్చి చేరుతోంది. ఈ క్రమంలో ప్రవాహం పెరిగింది. అయితే వారు మధ్యలో చిక్కుకున్నారు. బుధవారం ఏఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

శిక్షణకు మహిళా సర్పంచులు

నవతెలంగాణ-సారంగాపూర్



హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో 'మహిళలు ప్రధాన భూమిక' అంశంపై మహిళా సరంచులకు మంగళ, బుధవారాల్లో శిక్షణా తరగతులు నిర్వహించారు. సారంగాపూర్ సర్పంచ్ సుజాత, కౌట్ల(బి)సర్పంచ్ యశోద, దిలావర్‌పూర్ మండలం కాల్వ సర్పంచ్ అడేపు తిరుమల, లోలం సర్పంచ్ సవిత, బన్సపెల్లి సర్పంచ్ పద్మ, కుంటాల మండలం ఓల సర్పంచ్ ఫాతిమా హాజరయ్యారు. మహిళలలో మార్పు, సామర్థ్య నిర్మాణం, బాల్య వివాహాలు, ఆడపిల్లల జననం, గ్రామ పరిపాలనలో కుటుంబ సభ్యుల జోక్యం, విధులు, బాధ్యతలపై కోర్సు డైరెక్టర్ నాగేశ్వరరావు, నరేంద్రనాథ్‌రావు, సందీప్ సుల్తానియా, నాగమణి, వాణి శిక్షణ ఇచ్చారు.

ఆయుష్మాన్‌భవ ప్రారంభం



నవతెలంగాణ-తాంసి

కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్‌భవ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను బుధవారం వర్చువల్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ప్రారంభమైంది. తాంసి, భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మండల వైద్యాధికారులు డాక్టర్ నిఖిల్ రాజ్, డాక్టర్ శ్రావ్య ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత పథకం ద్వారా తెల్లరేషన్ కార్డు కలిగిన నిరుపేదలకు ఉచితంగా వైద్యం పొందవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్ నెస్ సెంటర్‌లో ప్రతి వారం ఆరోగ్య మేళా నిర్వహించి ఉచితంగా మందులు, వ్యాధి నిర్ధారణ చేస్తామన్నారు. ఈ అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన ప్రతి కుటుంబాలు ఆయుష్మాన్ భారత్‌కు అర్హులేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీంపూర్ జడ్పీటీసీ సుధాకర్, తాంసి సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, భీంపూర్ సర్పంచ్ లింబాజీ, వైద్య సిబ్బంది తులసి రామ్, నాగేశ్వర్, జ్ఞానేశ్వర్, గంగాధర్ ఉన్నారు.

భరంపూర్, ఖోడద్ గ్రామపంచాయతీలకు అవార్డులు

నవతెలంగాణ-తలమడుగు

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2023లో మండలంలోని భరంపూర్, ఖోడద్ గ్రామపంచాయతీలు ఎంపికయ్యాయి. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్మన్ రాథోడ్ జనార్ధన్, కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా సర్పంచులకు అవార్డులను అందించారు. గ్రామపంచాయతీల పారిశుధ్యం, పర్యావరణ పరిశుభ్రత, పనితీరు వివిధ అభివృద్ధి పనులకు గ్రామ పంచాయతీలకు అవార్డులు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, ఎంపీఓ దిలీప్ కుమార్, ఈజీఎస్ ఏపీఓ, తాంసి జడ్పఈటీసీ రాజు, ఖోడద్, భరంపూర్ సర్పంచులు ఆనంద్, భగీరథబాయి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-ఇచ్చోడ

అన్నివర్గాల అభివృద్ధియే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని జున్ని, బొరిగామ గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముందుగా బొరిగామ గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఏనుగు భూమా రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో దివ్యాంగులు, ఒంటరి మహిళ, బీడీ కార్మికులు, వృద్ధులు, గీత కార్మికులకు పెన్షన్‌లను అందుతున్నాయన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. పథకాల కారణంగా దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, సర్పంచ్ కుంట అరుంధతి సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముండే పాండురంగ్, తిరుమల గౌడ్, భీంరావ్, వై రాజేశ్వర్ రెడ్డి, రమణ రెడ్డి, రవిందర్ రెడ్డి పాల్గొన్నారు.

20 నుండి సమ్మెలోకి..

- డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మధ్యాహ్న భోజనం కార్మికులకు ప్రభుత్వం పెంచిన జీతాలు ఇస్తామని మాయ మాటలు చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు అన్నారు. బుధవారం డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భోజన కార్మికులు 20 నుండి సమ్మెకు వెళ్తారని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం కార్మికులను మోసం చేస్తూ జీతాలు పెంచడం లేదన్నారు. శ్రమ దోపిడీపై మండిపడ్డారు. అనంతరం డిఈఓకు సమ్మె నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో ఎండిఎం నాయకులు పుష్ప, నాగమణి, కవిత, గంగామణి, సత్యనారాయణ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి పేదలకు వరం

నవతెలంగాణ-బేల

దేశంలో ఏ రాష్టంలో కూడా లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ అన్నారు. మండల కేంద్రంలో 31మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను బుధవారం అందించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ కూడా కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలు లేవని, కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వనిత ఠాక్రె, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ మహేందర్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రె, సతీష్ పవార్, బండి సుదర్శన్, ఠాక్రె మంగేష్, తేజరావ్ మస్కె, సర్పంచులు వట్టిపెల్లి ఇంద్రశేఖర్, తేజరావ్ వాడ్కర్, విపిన్ ఖోడే, గోదురి భూమన్న పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

నవతెలంగాణ-దస్తురాబాద్

పశువుల్లో వ్యాధులు రాకుండా ముందస్తుగా పశుపోషకులు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని పశువైద్యాధికారి సుకన్య సూచించారు. బుధవారం మండలంలోని రేవోజీపేట గ్రామ పంచాయతీలోని గోండుగూడెంలో ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పాడి సందపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం పశు సందపపెంపుకు కృషి చేస్తుందన్నారు. గాలికుంటు టీకాలు వేయడంతో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆమె వెంట సర్పంచ్ సుజాత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య, ఉపసర్పంచ్ కొమురల్లి, సెక్రెటరీ గోవర్ధన్ రైతులు పాల్గొన్నారు.

జీవనభృతి కోసం కదం తొక్కిన బీడీ కార్మికులు

- ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-భైంసా



బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు జీవన భృతిని ఇవ్వాలని బీడీ కార్మికులు ఆందోళన చేపట్టారు. భైంసా పట్టంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి సమస్యల సాధన కోసం నినాదించారు. కేటగిరీల కార్మికులందరికీ రూ. 2016 జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. పట్టణంలోని ఐబీ నుంచి బస్టాండ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీలు చుట్టే కార్మికులు, బట్టీవాలా, చెన్నివాల, సార్టర్, ప్యాకర్స్, వాచ్‌మెన్ కార్మికులందరికీ నెలకు 2016 జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై 28 శాతం జీఎస్టీ విధించడంతో బీడీ పరిశ్రమ క్షీణించిపోయిందన్నారు. కార్మికులకు పని లేక నెలలో పది రోజులలోపు కూడా సగం రోజుకు మాత్రమే పని దొరుకుతుందన్నారు. ఒకవైపు పెరిగిన ధరలు, మరోవైపు పని దొరకకపోవడంతో బీడీ కార్మిక కుటుంబాలకు జీవనం భారం అవుతుందన్నారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న నెలసరి వేతన కార్మికులకు కూడా అతి తక్కువ వేతనాలు ఉండడంతో వారి జీవనం కూడా కష్టమవుతుందన్నారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. 2018 ఎన్నికల వాగ్దానంలో 2014 ఫిబ్రవరి 28 కటాఫ్ తేదీని ఎత్తివేసి 2019 వరకు పీఎఫ్ కలిగిన కార్మికులందరికీ జీవన భృతి అమలు చేస్తామని హామీ ఇచ్చి 9 సంవత్సరాలు అవుతున్న అమలు కావడం లేదన్నారు. జీవనభృతి దరఖాస్తుపై ఉన్న ఫ్రీజింగ్‌ను ఎత్తివేసి, బీడీలు చేసే కార్మికులందరికీ రూ.4000 అందించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల చట్టం ప్రకారం 5 సంవత్సరాలకు ఒకసారి వేతనాలను సవరించాలన్నారు. 12 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం సవరించలేదన్నారు. వేతన సవరణతో పాటు బీడీ కార్మికులందరికీ ఆంక్షలు లేకుండా రూ.4000 జీవన భృతి ఇవ్వాలన్నారు. లేని పక్షంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.బక్కన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రామ లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, జిల్లా కోశాధికారి ఎండి. గఫూర్, బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాళ్లు కట్ట లక్ష్మీ పాల్గొన్నారు.

నిర్మల్ : బీడీ కార్మికులకు భేషరుతుగా జీవనభృతి ఇవ్వాలని ఏఐఎఫ్‌టీయు రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 2016 నుండి బీడీ కార్మికులకు చాలామందికి జీవభృతి రావడం లేదన్నారు. వెంటనే ఎటువంటి ఆంక్షలు లేకుండా జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి సయ్యద్ మహమూద్, సంఘ సభ్యులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

అసంతృప్తినిచ్చిన మంత్రి హామీలు

- సమ్మె మరింత ఉధృతం చేస్తాం
- మూడో రోజుకు అంగన్వాడీల సమ్మె



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత మాట్లాడుతూ మంత్రి సత్యవతి రాథోడ్ పోరాడే సంఘాలను చర్చలకు పిలవకపోవటం అప్రజాస్వామికమన్నారు. మళ్లీ పాత పద్ధతిలోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేసే విధంగా మంత్రి హామీలు ఉన్నాయన్నారు. మంత్రి హామీలు సమస్యలను పరిష్కారం చేయకపోగా మరింత అసంతృప్తి పెంచిందన్నారు. అతి ముఖ్యమైన డిమాండ్స్ పర్మినెంట్, కనీసవేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర ముఖ్యమైన డిమాండ్స్‌ను ఏవీ ప్రస్తావించలేదన్నారు. బతికి ఉన్నప్పుడు కావాల్సిన సౌకర్యాలను కల్పించకుండా ఆ డిమాండ్స్‌ను పక్కన పెట్టి కేవలం చనిపోయిన తర్వాత దాహన సంస్కారాలు నిర్వహించడానికి టీచర్లకు రూ.20వేలు, ఆయాలకూ రూ.10వేలు ప్రభుత్వం నిర్ణయం చేయడం దుర్మార్గమన్నారు. పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన అంగన్‌వాడీ టీచర్ గంగుతాయి ఆధ్వర్యంలో సెంటర్ పరిధిలోని తల్లిదండ్రులు సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ రూ.500 విరాళంగా ఇచ్చారు. వారికి జిల్లా కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో డాక్టర్లను నియమించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సరైన రీతిలో వాడుకోవాలని, వెంటనె ఆసుపత్రిలో వైద్యులను నియమించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. వైద్యులను నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆసుపత్రి ఎదుట దీక్ష చేపట్టారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూ.120కోట్లతో మంజూరు చేసిన సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్లను నియమించకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. నాయకులకు బుద్ధి చెప్పే విధంగా గాడిదకు వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల బాధలు, అవసరాలు ఏమాత్రం పట్టని ఎమ్మెల్యే జోగు రామన్న మెరుగైన వైద్యం అంటూ పట్టణంలో హోర్డింగ్స్, బ్యానర్లను పెట్టడం సిగ్గుగా భావించాలన్నారు. ఆసుపత్రిలో తాత్కాలిక ఉద్యోగాలపై మాత్రం జోగు రామన్నకు చాలా శ్రద్ధ ఉంటుందన్నారు. ఎందుకంటే ఉద్యోగాలను రెండు నుండి మూడు లక్షలకు అమ్ముకోవచ్చని తెలిపారు.



కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆదినాథ్, చంద్ర, విజయ్, దినేష్ మాటోలియ, జోగు రవి, రఘుపతి, సోమ రవి, ఆకుల ప్రవీణ్, రాజేష్, కృష్ణ యాదవ్, గొర్ల రాము, గంగారెడ్డి, సంతోష్, దయాకర్ శ్రీనివాస్, మహేందర్, రాళ్లబండి మహేందర్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలి

నవతెలంగాణ-కడెం



అర్హులైన లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేపట్టాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ ఎంపిక సర్వే పూర్తయి దాదాపు మూడు నెలలు గడుస్తున్నా నేటికీ లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయకపోవడంతో అద్దెలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట సంఘం కోశాధికారి దుర్గం లింగన్న ఉన్నారు.

ఓపెన్ జిమ్‌కు ఎంపీపీ భూమిపూజ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

చాందా(టి) గ్రామంలో బుధవారం ఓపెన్ జిమ్‌కు ఎంపీపీ గంగ్రత్ రమేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగు రామన్న సహకారంతో సుమారు రూ.8లక్షల50వేలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారట్ల భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు కుమ్ర రాజు, సెవ్వ జగదీష్ యాదవ్, చాందా(టి) మాజీ ఎంపీటీసీ అరె రవి, సుదర్శన్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నవీన్

నవతెలంగాణ-నార్నూర్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆదేశాల మేరకు రెండు రోజుల క్రితం ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా జిల్లాపెల్లి నవీన్ కుమార్ నియమితులయ్యారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు లక్ష్యంగా నూతన జిల్లా కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ సమక్షంలో ఏర్పాటు చేసిన జిల్లా సదస్సులో నార్నూర్, ఉట్నూర్, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్ మండలాలకు ఎమ్మార్పీఎస్ ఇన్చార్జిగా వ్యవహరించిన తనకు జిల్లా ప్రధాన కార్యదర్శి అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె వాయిదా

నవతెలంగాణ-నిర్మల్

నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగుల సమ్మె వాయిదా వేస్తున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ తెలిపారు. సంబంధిత అధికారులతో చర్చలు జరిపిన నేపథ్యంలో సమ్మె వాయిదా వేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, రాములు, సురేఖ, నస్రిన్, సుజాత, అర్చన పాల్గొన్నారు.

ఉద్యమకారుడు మల్లన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-సారంగాపూర్

తెలంగాణ ఉద్యమకారుడు మల్లన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల తెలంగాణ పోరం అధ్యక్షులు సామల వీరయ్య అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ కుక్కల మల్లన్న ఉద్యమం చేసినా బతుకు మారలేదని ఆవేదన చెంది 5న పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిశాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పని చేసిన మల్లన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

గర్భిణులకు పోషకాహారంతోనే ఆరోగ్యం



నవతెలంగాణ -బోథ్

గర్భిణులు పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూప్‌వైజర్ లలిత అన్నారు. బుధవారం మండలంలోని సాకేర గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పోషకాహారం లోపం లేకుండా మంచి ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, అమత హస్తం వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుశీల, ప్రధానోపాధ్యాయురాలు అనసూయ, సింధు, ఆశా వర్కర్ రాధిక పాల్గొన్నారు.

పెరిక సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం

నవతెలంగాణ-దస్తురాబాద్

నూతనంగా ఎన్నికైన పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా చుంచు భూమన్న, మండల అధ్యక్షుడిగా శెట్టి శ్రీనివాస్‌లను బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని శాలువతోసత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయా కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ సింగారి కిషన్, వైస్ ఎంపీపీ రాజు నాయక్, జడ్పీటీసీ శారద శ్రీనివాస్, సంతోష్, సర్పంచులు భూమేష్, లక్ష్మిరాజం, అంజన్న, సుధాకర్, శరత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు

ముమ్మరంగా సాగుతున్న ముఖ గుర్తింపు హాజరు ప్రక్రియ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ పాఠశాలల్లో ముఖగుర్తింపు హాజరు ప్రకియ ముమ్మరంగా సాగుతుంది. బుధవారం సెక్టోరియల్ అధికాని జెట్టి నారాయణ గుడిహత్నూర్ మండలంలోని సీతాగొంది కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ పరిధిలో గల ఉపాధ్యాయులకు ఫేషియల్ అటెండెన్స్ ఆప్‌లో విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వివరించారు. అదేవిధంగా మిగతా ప్రభుత్వ స్థానిక సంస్థల యాజమాన్యంలోని పాఠశాలలు, కేజీబీవీల, ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడా యాప్ ద్వారా విద్యార్థుల రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయాలని సూచించారు.

తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-కడెం

తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం ఖానాపూర్ పట్టణంలో జాన్సన్ నాయక్ నివాసంలో మండలంలోని పాత మద్దిపాడగ గ్రామానికి చెందిన దాదాపు 50 మంది యువకులు మాజీ ఎంపిటిసి రాజేశ్వర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి జాన్సన్ నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు.

రైల్వేలైన్ బోథ్ ప్రాంతం గుండా వెళ్లేలా చేయాలి

నవతెలంగాణ-బోథ్

నూతన ప్రతిపాదన రైల్వే లైన్ బోథ్ ప్రాంతం గుండా నిర్మించాలని బుధవారం బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్ దక్షిణ మధ్య రైల్వే బోర్డు డైరెక్టర్ జీవీ రమణకు వినతిపత్రం అందించారు. రైల్వేలైన్‌తో పరిసర ప్రాంతాల గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఆయన వెంట విడిసి అధ్యక్షులు గట్ల గంగాధర్, వార్డు సభ్యులు షేక్ షాకీర్, నాయకులు సోలంకి సత్యనారాయణ, రవి ఉన్నారు.

ఎస్సైని సన్మానించిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కుభీర్

ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా కుభీర్ పోలీస్‌స్టేషన్ ఎంపికైంది. ఎస్పీ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఎస్సై ఎండీ షరీఫ్ అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకోని బుధశారం బీజేపీ నాయకులు ఎస్సైని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సూదం మాట్లాడుతూ మండల ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ వారికి సేవలందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దత్తాత్రి, గంగశేఖర్, లింబాద్రి పాల్గొన్నారు.

పంట క్షేత్రాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణాధికారులు

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని కస్రా, డోదర్నా, సాంగ్వి గ్రామాల్లోని పంటక్షేత్రాలను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించారు. పత్తి, సోయా పంటలకు వచ్చే వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు మాట్లాడుతూ గతంలో కురిసిన వర్షాలతో సోయా, పత్తి పంటలకు తెగుళ్లు వచ్చాయన్నారు. రైతులు గమనించి వాటికి అవసరమైన మందులను పిచికారీ చేయాలని సూచించారు. వర్షాల వల్ల పెరుగుదల తగ్గడంతో ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి కృష్ణ, నారాయణ, అశ్విని, సాయినాథ్ ఉన్నారు.



నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

ఒంటికాలిపై నిలబడి భగీరథ కార్మికుల నిరసన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ భగీరథ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు బోగే ఉపేందర్, అల్లూరి లోకేష్, లింగయ్య, బుఖ్య రాజు, జాదవ్ రాజేందర్ లు మాట్లాడుతూ ఎల్అండ్‌టీ ఎవరెస్ట్ కంపెనీ యాజమాన్యాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఆందోళనలో భాగంగా 20న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో స్థానిక జడ్పీటీసీ నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్‌కు కార్మికుల సమస్యలను సభ దృష్టికి తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేయడంతో పాటు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిరసనలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు బాలేష్, సురేష్, వెంకటేష్, తాజ్, శ్రీకాంత్, అనిల్, రవీందర్, వేణు, రాజేష్ పాల్గొన్నారు.

ఐక్యంగా పార్టీ విజయానికి కృషి చేయాలి

ఆసిఫాబాద్ : కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి, కర్ణాటక ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్కెట్ ఆశిస్తున్న వారు ఎందరునప్పటికీ టిక్కెట్టు ఒక్కరికే దక్కుతుందన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో ఎన్నో అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈనెల 17న హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభకు శ్రేణులు భారీగా తరలిరావాలని, 18న నియోజకవర్గంలో డిక్లరేషన్‌పై ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. అనంతరం టిక్కెట్టు కోసం దరఖాస్తు చేసుకున్న వారితో విడివిడిగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ, పార్లమెంటరీ ఇన్‌చార్జిలు సూరం రవీందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు జువాజీ అనిల్ గౌడ్, రాథోడ్ గణేష్, బుర్సా పోచయ్య, అజ్మీర శ్యాంనాయక్, మర్సకోల సరస్వతి పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్



నవతెలంగాణ-కెరమెరి

పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆసిఫాబాద్ ఎస్పీ కే.సురేష్ కుమార్ పోలీసులకు సూచించారు. బుధవారం కెరమెరి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అనంతరం రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్ రూంలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్, కెరమెరి ఎస్సై విజయ్ పాల్గొన్నారు.

వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నత విద్య విషయంలో చాలా వెనుకబడి ఉందన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు పై చదువులకి ఏ ఒక్క ఉన్నత విద్యా సంస్థ కూడా లేదన్నారు. జిల్లాలో చాలా వరకు వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు వ్యవసాయంపై పూర్తి అవగాహన ఉందన్నారు. సాంకేతిక అదునాతన పద్ధతులని నేర్చుకొని రైతులకి మేలు జరగాలంటే వ్యవసాయ యూనివర్సిటీ అవసరమన్నారు. ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు సిరికొండ సాయికష్ణ, నాయకులు ఆవిడపు తరుణ్, అనుమాండ్ల సిద్ధార్థ ఉన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం తనిఖీ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని దరోగపెల్లి గ్రామ పంచాయతీని బుధవారం డీఎల్‌పీఓ సురేష్‌బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని రికార్డులను పరిశీలించిన ఆయన గ్రామంలో పారిశుధ్య పనులను చేయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవాజీ, ఎంపీడీఓ గంగాసింగ్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో పార్టీ బలోపేతం అయ్యే విధంగా కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్ కార్యకర్తలకు సూచించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి రాష్ట్ర కమిటీ ఇచ్చిన 13 కార్యక్రమాలను విజయవంతం చేయాలని, దీనిలో భాగంగా ఈనెల 16వ తేదీన నిర్వహించే బూతు స్థాయి కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర ఆత్మారాం నాయక్, పాల్వాయి హరీష్ బాబు, కృష్ణకుమారి, కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, కోట్నాక విజయ్, సేర్ల మురళీధర్, కొలిపాక కిరణ్, నాయకులు వీరభద్రచారి సొల్లు లక్ష్మీ, గుల్బం చక్రపాణి, విశాల్, అశోక్, వెంకట్ నాయక్, సునీల్ చౌదరి పాల్గొన్నారు.

నేడే పొలాల పండుగ

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పొలాల పండుగను రైతులు ఘనంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగా గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. రైతులకు మొదటి పండుగ కావడంతో రైతులు బసవన్నలకు అనేక రకాల అలంకరణ వస్తువులతో ముస్తాబు చేసి ఆలయాల వద్ద ప్రదక్షణలు నిర్వహిస్తారు. మండలంలోని దుకాణాల్లో రైతులు బసవన్నలకు సంబంధించిన అలంకరణ వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.

జిల్లా కేంద్రంలో కోతుల బెడద

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో రోజురోజుకు కోతుల బెడద పెరుగుతోంది. ఇప్పటికే పలుచోట్ల వ్యక్తులను గాయపరిచిన ఘటనలు కూడా ఉన్నాయి. కోతులు ప్రతిరోజు కాలనీలో బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా పైకాజినగర్‌లోని ఓ ఇంట్లో పూల కుండీలు పగులగొట్టడంతో యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

నిరుపేద వృద్ధులకు చీరల పంపిణీ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని బొంబాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎస్సీకాలనీలో నిరుపేద వృద్ధులకు సామాజిక కార్యకర్త చపిడె ప్రకాష్ బుధవారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాగిడె కాంతారావు, గోపాల్, ఇస్తారి, వెంకటేశ్ పాల్గొన్నారు.

వాడీవేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

- అధికారుల తీరుపై అగ్రహం
- సమాచారం ఇవ్వడం లేదంటూ అసహనం
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన జడ్పీ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. అధికారులు అభివద్ధి పనులకు, పథకాల పంపిణీకి సంబంధించి సమాచారం ఇవ్వడం లేదని సంబందిత అధికారులపై సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 44 శాఖలకు గాను 9 శాఖలపై మాత్రమే సమీక్ష జరిగి ఆయా శాఖలో ఉన్నతాధికారుల పట్టింపు లేని తనంపై సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి మాట్లాడుతూ అధికారులు మండలాల వారిగా గ్రామాల వారిగా అమలవుతున్న పథకాలను స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. కల్యాణలక్ష్మి, మాదిరి బీసీ బంధు, మైనారిటీ బంధుతో పాటు ఇతర పథకాలను ఎంపీడీఓ కార్యాలయాల్లో పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఆవిర్భావం తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందని మెడికల్ కళాశాలతోపాటు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లాకు వస్తున్నాయని వీటితో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మండల స్థాయి సమావేశానికి అధికారులు హాజరు కావడం లేదని తప్పనిసరిగా హాజరయ్యేలా ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ బొర్కాడ హేమంత్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అధికారులు పనిచేయాలన్నారు. దహెగాం మండల కేంద్రంలోని పశువైద్యశాల పూర్తి చేయించడంతోపాటు ఇట్యాలలో అవసరమైన స్థలాన్ని మంజూరు చేస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ప్రయివేట్ అంబులెన్సులు ప్రవేశిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గిరి వికాసం పకడ్బందీగా అమలయ్యేలా చూస్తానని అన్నారు. జిల్లాలో డాక్టర్ల కొరత తీరేందుకు మరో 20 మంది డాక్టర్ల నియామకానికి ఉత్తర్వులు వచ్చాయని త్వరలోనే నియామకం పూర్తి చేసి అవసరం ఉన్న చోట నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి పాల్గొన్నారు.

అధికారులు స్థానికంగా ఉండాలి

ఎమ్మెల్యే ఆత్రం సక్కు



వివిధ శాఖల సమీక్షల సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అప్పుడే పనులు వేగవంతం అవుతాయన్నారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో అభాసు పాలవుతుందన్నారు. రైతు వేదికలు, స్మశాన వాటికల బిల్లులను ఆన్‌లైన్ చేయకపోవడంతో కాంట్రాక్టర్లు నష్టపోయారని తెలిపారు. బిల్లులు రికార్డు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య శాఖ నిర్లక్ష్యం పెరిగిపోయిందని ప్రయివేట్ అంబులెన్స్‌లకు ఊతం ఇచ్చేలా అధికారులు వ్యవహరిస్తున్నారని లైట్లు లేవని అంబులెన్స్ పక్కకు పెట్టడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. గిరి వికాసం ద్వారా వందల కోట్ల రూపాయల నిధులు విడుదలైనప్పటికీ అధికారులు పనిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మెడికల్ కళాశాలలో స్థానికులకు అవకాశం ఇవ్వాలి

మల్లికార్జున్, ఎంపీపీ ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలలో పని చేయడానికి స్థానికులకు అవకాశం కల్పించాలన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా డ్రోన్‌తో విత్తనాల పంపిణీకి సంబంధించి తెచ్చిన డ్రోన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ట్రైకర్ పెండింగ్ రుణాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

జిల్లా వైద్యాధికారి దీర్ఘకాలం ఉండేలా చూడాలి

ఎమ్మెల్సీ దండే విఠల్



జిల్లా వైద్యాధికారిగా ఉండే వ్యక్తి సుదీర్ఘంగా ఉండేలా చూడాలని అప్పుడే నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలు జిల్లాలో ఐదుగురు వైద్యాధికారులు మారడంతో వైద్య సేవలు సరిగ్గా అందడం లేదన్నారు. రెబ్బెన పాత పోలీస్‌స్టేషన్ ఖాళీ చేసి ఎంపీడీఓ కార్యాలయానికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

భగీరథ కార్మికులకు జీతాలు చెల్లించాలి

నాగేశ్వరరావు, జడ్పీటీసీ అసిఫాబాద్



భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్ జీతాలు చెల్లించాలన్నారు. పనిచేస్తున్న కార్మికుల కంటే ఎక్కువ పేర్లు నమోదు చేసి నిజమైన కార్మికులకు జీతాలు రాకుండా చేస్తున్నారని దీనిపై విచారణ జరిపించాలన్నారు. జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. గిరి వికాసం పథకంలో ఎన్ని ఫీట్లు బోర్ వేసినప్పటికీ 300 ఫీట్లకు బిల్లులు చేస్తున్నారన్నారు. ఆస్పత్రి నిధులు ఇష్ట రాజ్యాంగ వాడుతున్నారని అన్నారు.

పెండింగ్ రహదారులు పూర్తి చేయాలి

అజయ్ కుమార్, జడ్పీటీసీ వాంకిడి



మండలంలో పెండింగ్ రహదారులు పూర్తి చేయాలన్నారు. అలాగే హైవే పనుల నిమిత్తం అడ్డగోలుగా క్రషర్ లారీలు నడుస్తున్నాయని దీనితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిపై నియంత్రణ చేయాలన్నారు. కమాన రహదారి పూర్తి చేయాలని కోరారు. ఆస్పత్రి పరిస్థితి అధ్వానంగా తయారైందని సేవలు మెరుగుపరచాలన్నారు. ఇంద్రానగర్ పెద్ద బ్రిడ్జి వద్ద పైప్ లైన్ వేసి నీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు.

రుణమాఫీలో ఇబ్బందులు లేకుండా చూడాలి

రామారావు, జడ్పీటీసీ దహెగం



రైతులకు ప్రభుత్వం ఇస్తున్న రుణమాఫీలో ఇబ్బందులు కాకుండా చూడాలని కోరారు. కోఆపరేటివ్ బ్యాంకులో రుణమాఫీ మొత్తం జమ కావడం లేదని, దీనితో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న గొర్రెల పంపిణీ యూనిట్లు పూర్తి చేయాలని కోరారు. పశు వైద్య భవనాన్ని కాంట్రాక్టర్ ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఆయనకు పెండింగ్ డబ్బులు చెల్లించి దానిని పూర్తి చేయాలని కోరారు.

పీహెచ్‌సీలో పరీక్షలు నిర్వహించాలి

చంద్రశేఖర్, జడ్పీటీసీ తిర్యాని



వైద్య పరీక్షల ఫలితాల కోసం తమ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు మూడు రోజులపాటు ఎదురుచూడాల్సి వస్తుందని అక్కడే పరీక్షలు నిర్వహించేలా చూడాలన్నారు. మండలంలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయని తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

ఫ్లెక్సీలు చించేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా నాయకురాలు వజ్రమ్మ



నవతెలంగాణ-దహెగాం

అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం గత మూడు రోజులుగా చేపట్టిన సమ్మె శిబిరం వద్ద ఉన్న ఫ్లెక్సీని చింపిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా నాయకురాలు వజ్రమ్మ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సమ్మె శిబిరం వద్ద ఆందోళన కొనసాగిస్తూ చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలకేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గత మూడు రోజులుగా తాము శాంతియుతంగా సమ్మె చేస్తున్నామన్నారు. బుధవారం సైతం తాము సమ్మె చేస్తున్న సమయంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు దేవేందర్ తన కారును శిబిరం ముందు నిలిపి కారును ఇక్కడ పెట్టుకోవాలి ఇది నా స్థలం, నాకు పట్టా ఉంది. వెంటనే ఖాళీ చేయాలని హెచ్చరించాడన్నారు. దీంతో ఇది ప్రభుత్వ స్థలమని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తాము ధర్నా నిర్వహిస్తున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు చెప్పినప్పటికీ వినకుండా శిబిరంలోని ఫ్లెక్సీని చింపివేసి జెండాలను పీకి పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తుంటే ప్రయివేటు వ్యక్తి దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జయ, భాగ్య, విజయలక్ష్మి, పద్మ, పార్వతి, గౌసియా, రూప, ఈశ్వరి పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని చెడ్వాయి, బొంబాయిగూడ గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాస్పెల్లి, ఎలుకపెల్లి గ్రామీణ బ్యాంకుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాస్పెల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సాయిచరణ్, ఎలుకపెల్లి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజేశ్వర్‌రావు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఖాతాదారునికి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ బందన్ యోజన పథకంతో పాటు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని వారికి సూచించారు. ఖాతాదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నామని, తద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి జగదీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా ఓటరు నమోదుచేసుకొని వినియోగించుకోవాలని తహసీల్దార్ లలిత, ఎంపీడీఓ ఎన్.రాజేశ్వర్ అన్నారు. బుధవారం ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల సమాఖ్య కేంద్రంలో మహిళా సభ్యులకు ఓటు హక్కు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశమని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులలో ప్రధానమైంది ఓటు హక్కు అని అన్నారు. దీనిని గుర్తించి ప్రతి ఒక్కరు ఓటరు నమోదుచేసుకోని వారు నమోదు చేసుకోవాలని, ఈ నెల 19వ తేదీ వరకు పోలింగ్ బూత్‌ల్లో నూతన ఓటరు నమోదుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ సెర్ప్ ఏపీఎం దుర్గయ్య, గిరిదవర్‌లు జుగాజీరావు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల మౌనదీక్ష



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

ఉమ్మడి ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ స్థానిక టీడీపీ నాయకులు బుధవారం పట్టణంలోని గాంధీ చౌక్‌లోని గాంధీ విగ్రహం ఎదుట మౌన దీక్ష చేపట్టారు. ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు గుళ్ళపల్లి ఆనంద్ మాట్లాడుతూ 42 సెంటర్లలో 215000 మందికి స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇచ్చి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని, ఆంధ్ర రాష్ట్రంలో భారత రాజ్యాంగం అమలులో లేదని, రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని దుయ్యబట్టారు. త్వరలో చంద్రబాబు నిర్దోషిగా బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గుల్లపల్లి లావణ్య, పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శులు పరుచూరి సురేష్, తిరుపతి గౌడ్, టీఎన్ టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, గులాబ్ రావ్, మధుకర్, రాజేష్, చల్లూరి శంకర్, మాగ్బూల్ హుస్సేన్, యలమంచలి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది సమ్మె తాత్కాలిక వాయిదా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మె ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ తెలిపారు. వైద్య విధాన పరిషత్ ఉన్నత అధికారులతో నిర్వహించిన చర్చల్లో వారు సానుకూలంగా స్పందించడంతో గత 13 రోజులుగా చేస్తున్న సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి తుకారంకు విరమణ పత్రం అందించి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము పెట్టిన డిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేదంటే మళ్లీ నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిపల్లి మధుకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షకీల్, కోశాధికారి సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు సాయికృష్ణ, సదాలక్ష్మి, అనుశ, సునీత, జాయింట్ సెక్రటరీలు శ్రీదేవి, మమత, రోజ్ లీన, రజని, నాయకులు వెంకటేష్, కాశికమల పాల్గొన్నారు.



జీరో సర్వీస్ ప్రకారం బదిలీలు చేపట్టాలి

నవతెలంగాణ-దహెగాం

జీరో సర్వీస్ ప్రకారం బదిలీలు చేపట్టాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కలిసి ప్రిన్సిపల్ అమరేందర్‌కు బుధవారం స్థానిక కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ మీడియట్ విద్యా విభాగంలో త్వరలో జరిగే బదిలీల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే టీచింగ్, నాన్‌టీచింగ్ వారికి జీరో సర్వీస్ ప్రకారం బదిలీలు చేపట్టాలన్నారు. గత దశాబ్ద కాలంగా కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహిస్తున్నామని, ఈ సర్వీస్ ప్రకారం అవకాశం కల్పిస్తే ఊరట లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, బావాజీ, దౌలత్, మహేందర్, గణపతి, శ్యానవాజ్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయించాలి

• టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గోపతి సత్తయ్య

నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గోపతి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆసిఫాబాద్ కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు ఇతర యూనియన్ జర్నలిస్టులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇదివరకే జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో స్థలాలు గుర్తించామన్నారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చిన వెంటనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఆర్.ప్రకాశ్ రెడ్డి, పార్వతి రాజేష్, ఎస్.రమేశ్, కాచం సతీశ్, సత్యం, సంతోష్, శ్రీదర్ పాల్గొన్నారు.

సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టండి

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని గ్రామపంచాయతీలకు మంజూరైన సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలు తక్షణమే చేపట్టాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకం కోసం దరఖాస్తు దారుల ఆధార్ కార్డులను మొబైల్‌తో లింక్ చేసి డాక్యుమెంట్లను ఎంపీడీఓ కార్యాలయంలో అప్పగించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించిన మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మొక్కలు లేని చోట మొక్కలు నాటలని, పంచాయితీ నర్సరీలలో మిగిలిన మొక్కలను క్రమపద్ధతిలో అమర్చి సంరక్షించాలన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో క్రమం తప్పకుండా పారిశుధ్య నిర్వహణ జరిగేలా చూడాలని తెలియజేశారు. సమావేశం నందు మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, ఏపీఓ నందకుమాం పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి

• ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు

నవతెలంగాణ-దండేపల్లి

అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. గత 45 ఏండ్లుగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తు న్నారన్నారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, తదితర రాష్ట్రంలో హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్‌తో పాటు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు అమలు చేస్తున్నారన్నారు. కానీ తెలంగాణలో మాత్రం ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కలిందర్ అలీఖాన్, పెరిక రాజేష్, మేదరి దేవవరం పాల్గొన్నారు.

జన్నారం : అంగన్‌వాడీలకు కనీస వేతనం చెల్లించాలని సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కళిందర్ ఖాన్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి, దాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మూడు రోజులుగా నిరావధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిరుపతి, ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు అబ్దుల్లా ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా



దండేపల్లిలో..

కార్యదర్శి తోకల సరస్వతి, సీఐటీయూ మండల నాయకులు నాశ్రీమా, సునీత, లక్ష్మి, వజ్ర, జమున పాల్గొన్నారు.

తాండూర్ : అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు చేస్తున్న నిరవధిక సమ్మె మూడవ రోజు బుధవారం కొనసాగింది. నిరాహార దీక్ష జరిలం అవుతున్న సందర్భంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఐసీడీఎస్ అధికారులు తాండూర్ రేచీని గ్రామపంచాయతీలలో అంగన్‌వాడీ సెంటర్లను వీఓఏల ద్వారా నడిపించడానికి ప్రయత్నించారు. గ్రామ పరిధిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు స్థానిక ప్రజల మద్దతు ఉండడంతో అంగన్‌వాడీ సెంటర్లకు బాలికలు బాలింతలు హాజరు కాలేదు. మండలంలోని ఏ ఒక్క సెంటర్‌లో పౌష్టికాహార పంపిణీ జరగలేదు. తాండూర్ ఎస్సీ కాలనీ సెంటర్‌లో వీఓఏ సెంటర్ నడపడానికి ప్రయత్నించగా కొంత వివాదం తలెత్తింది. మూడవరోజు నిరాహార దీక్షలో అంగన్‌వాడీ టీచర్లు అటుకుల అల్పాహారంతో కడుపు నింపుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూలవతి, లీలావతి, మీనా, అమృత, లక్ష్మి, పావని, శారద, విజయ, లక్ష్మి పాల్గొన్నారు.

చెన్నూర్ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి మాట్లాడుతూ తమ సమస్యలు వెంటనే పరిష్కారం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు జి.ప్రకాష్, బోడంకి చందు సీఐటీయూ జిల్లా నాయకులు, సంకె రవి, జిల్లా నాయకులు సరిత, శ్యామల, నిరోష, శారద, భాగ్యలక్ష్మి, సావిత్రి, వరలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

జైపూర్ : సమస్యల పరిష్కారంతో పాటు హక్కులను సాధించుకోవడం కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అంగన్‌వాడీలు గురువారం నుంచి సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు భానుమతి ఆధ్వర్యంలో చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు పద్మ రాజేశ్వరి, పద్మావతి, సరిత తదితరులు పాల్గొన్నారు.



జన్నారంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన ఏఐటీయూసీ నాయకులు



తాండూర్‌లో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



జైపూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

6క్వింటాళ్ల వడ్లకు క్వింటాల్ 50 కిలోల బియ్యం

• రైస్ మిల్లులో మోసపోయిన రైతు



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని దేవునిగూడా గ్రామానికి చెందిన జంగిలి సురేష్, అనే రైతు తన పొలంలో పండిన ఆరు క్వింటాళ్ల వడ్లను, బియ్యంగా మర్చడానికి బుధవారం మండల కేంద్రంలోని శ్రీరాఘవేంద్ర, మాడ్రన్ రైస్ మిల్‌కు బుధవారం తీసుకువచ్చాడు. ఆరు క్వింటళ్ల వడ్లకు గాను క్వింటాల్ 57 కిలోల బియ్యమే రావడంతో ఆ రైతు లబోదిబోమన్నాడు. దీంతో స్థానిక పోలీసులకు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడంతో ఆర్ఐ భానుచందర్ శ్రీ రాఘవేంద్ర మోడ్రన్ రైస్ మిల్లుకు వచ్చి తనిఖీలు చేపట్టారు. రైస్ మిల్ యజమాని అందుబాటులో లేకపోవడంతో, గుమస్తాని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాత్కాలికంగా రైస్ మిల్‌కు తాళాలు వేశారు. ఈ సందర్భంగా రైతు సురేష్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ, రైస్ మిల్లు లోపల యంత్రాలలో బియ్యం ఉన్నాయని, వాటి తాళాలు తీసి చూస్తే గాని అసలు కథ బయటపడే అవకాశం లేదన్నారు. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి మిల్లు యజమానిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



నవతెలంగాణ-కాసిపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం కాసిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో 45 మంది హిందూ, ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ మాట్లాడుతూ రాబోయే గణపతి నవరాత్రి ఉత్సవాలు సామరస్య పూర్వకంగా జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గంగారాం, పోలీస్ సిబ్బంది, హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

మండల ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-భీమారం

రానున్న శసన సభ ఎన్నికల నేపథ్యంలో మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం మండల బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నికల విధివిధానాలపై చర్చించారు. ఇందు కోసం బూత్ లెవల్ కమిటీ ఇన్‌ఛార్జి గ్రామ స్థాయి కమిటీలు, వార్డు స్థాయి కమిటీలు, మహిళ కమిటీలు, యూత్ కమిటీలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు గ్రామ కమిటీ అధ్యక్షులకు గ్రామ స్థాయి కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల ఎంజెంట్ చెరుకు సరోత్తంరెడ్డి, స్థానిక సర్పంచ్ గద్దె రాంరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి



నవతెలంగాణ-జైపూర్

అనారోగ్యానికి గురి కాకుండా ఎవ్వరికి వారుగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రావ్య సూచించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో స్థానిక సర్పంచులతో కలిసి ఆరోగ్య పరిరక్షణపై అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా క్షయ వ్యాధిగ్రస్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఆయుష్మాన్ భవ కార్యక్రమాల్లో భాగంగా వైద్య పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వారిగా ఏర్పాటు చేయడంతో పాటు సబ్ సెంటర్ల పరిధిలో ఈ నెల 20, 27 తేదీల్లో ఆరోగ్య మేళా కార్యమ్రం ద్వార వైద్య పరిక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాలు పైబడిన వారికి విధిగా బీపీ, షుగర పరిక్షలు చేయడంతో పాటు ఆబా (ఏబీహెచ్) కార్డుల పంపిణీ, బ్లెడ్ డోనేషన్, స్క్రీనింగ్ టెస్టులు, టెలి కన్‌సల్టేషన్ తదితర విషయాలపై అవగాహణ కల్పించడం జరుగుతుందని తెలిపారు.

చెన్నూర్ ఎమ్మెల్యే టికెట్ మాదిగలకే కెటాయించాలి

• ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాదిగ



నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ అసెంబ్లీ నియోజవర్గ ఎమ్మెల్యే టికెట్ మాదిగలకే కెటాయించాలని ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ మాదిగ బిడ్డలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 1962 నుండి 2018 వరకు జరిగిన ఎన్నికల్లో ఎస్సీ రిజర్వైన చెన్నూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఒకే ఒకసారి మాదిగలకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా 1978 ఎన్నికల్లో పోటీ చేసిన సీ నారాయణ స్థానికేతరుడైనా సరే ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీ నారాయణను గెలింపించుకున్నారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు చెన్నూర్ ఎస్సీ రిజర్వు నియోజకవర్గంలో మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రేపు జరుగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీలు మాదిగలను తమ అభ్యర్థులుగా పోటీలో నిలుపాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా స్థానికుడైన మాదిగ బిడ్డ నల్లాల ఓదెలు అవకాశం ఇచ్చిన మూడు సార్లు గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. ప్రజల మనిషిగా, ప్రజాదరణ కలిగిన నల్లాల ఓదెలుకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామగిరి రాము మాదిగ, జిల్లా నాయకులు జనార్దన్ మాదిగ, గ్రామ అధ్యక్షులు రామగిరి రాకేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రామగిరి అభిరామ్ మాదిగ, కళ్యాణ్ రాజ్ కుమార్, ప్రవీణ్, రఘు, తిరుపతి వెంకటేశ్ పాల్గొన్నారు.

వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రగతి మైదానంలో డబ్ల్యూపీఎస్, జీఏ వార్షిక క్రీడా పోటీలను బుధవారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, కాబట్టి యాజమాన్యం ఖర్చుకు వెనుకాడకుండా అన్ని ఏరియాల ఉద్యోగ క్రీడలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ రోజు వాలీబాల్ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులు చాలామంది యువకులు ఉన్నారని, క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించాలని కోరారు. శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులు ఏరియా లెవల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, కంపెనీ లెవెల్‌లో, కోల్ ఇండియా లెవెల్‌లో కూడా అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించాలని కోరారు. జనరల్ మేనేజర్ వాలీబాల్ క్రీడాకారులతోపాటు ఆటలలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మొదటి రోజు వాలీబాల్ పోటీలలో మొదటి స్థానంలో శ్రీరాంపూర్ జట్టు, రెండవ స్థానం ఆర్కే-7 జట్టు నిలిచాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఎస్ఓ టూ జీఎం కె.రఘుకుమార్, డీజీఎం(ప) పి.అరవింద రావు, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ పాలకుర్తి రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ చాట్ల అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తోట సురేష్, జనరల్ కెప్టెన్ రిక్కల గోపాల్, వాలీబాల్ కెప్టెన్ కె.రమేష్ పాల్గొన్నారు.

కర్ణాటక ఫలితాలే తెలంగాణాలో

• మొట్టమొదటి సారి సీడబ్ల్యూసీ సమావేశం తెలంగాణాలో
• ఏఐసీసీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మోహన్ జోషీ

నవతెలంగాణ-హాజీపూర్

రాబోవు ఎన్నికల్లో కర్ణాటక ఫలితాలే తెలంగాణాలో పునరావృతం అవుతాయని ఏఐసీసీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మోహన్ జోషీ అన్నారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అధ్యక్షతన బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సమావేశంలో మోహన్ జోషీతో పాటు, పీసీసీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి సంజీవరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ జోషీ మాట్లాడుతూ సీడబ్ల్యూసీ సమావేశాలు ఎప్పుడైనా డిల్లీ లోనే జరిగేవని అన్నారు. కానీ మొట్ట మొదటి సారిగా దేశ రాజధాని దాటి తెలంగాణాలోని హైదరాబాద్‌లో ఈ నెల 16న జరనున్నాయని తెలిపారు. 17న శ్రీశైలం రోడ్ తుక్కు గూడలో జరగబోయే భహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీలు హాజరు కానున్నట్లు తెలిపారు. సభలో కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రకటించనున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ విధానాలతో దేశ ప్రజలు విసిగిపోయా రన్నారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు బ్రతక లేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. కేంద్రంలో కూడా ఇండియా కుటమే అధికారంలోకి రానున్నట్లు తెలిపారు. స్థానిక నాయకుడు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్‌రావు, కాంగ్రెస్‌కు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ల పాల్గొన్నారు.

గత సమస్యలు తీర్చకుండానే ఎన్నికలా..?

నవతెలంగాణ-నస్పూర్

గత సమస్యలు తీర్చకుండానే ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి టీబీజీకేఎస్ నాయకులను ప్రశ్నించారు. బుధవారం ఆర్కే న్యూటెక్ గనిలో డివిజన్ ఉపాధ్యక్షులు కస్తూరి చంద్రశేఖర అధ్యక్షతన వివరించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలోని కార్మికుల సమస్యలపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఏనాడూ మాట్లాడలేదని మండిపడ్డారు. కోవిడ్ సమయంలోను ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేసిన కనీసం సొంతింటి పథకం కోసం ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తే కార్మికుల గురించి అసెంబ్లీలో మాట్లాడని ఎమ్మెల్యేలను మళ్లీ ఎందుకు గెలిపించుకోవాలని ప్రశ్నించారు. ఏరియర్స్ మా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మాట్లాడారని చెప్పే నాయకులు సంస్థకు రావలసిన బకాయిలు రాక ఆర్థికంగా నష్టపోతు చివరికి జీతాలకు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితికి తీసుకువచ్చిన ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని అన్నారు. అంతేకాకుండా స్వయానా ముఖ్యమంత్రి మారు పేర్లు సవరిస్తానని చెప్పిన ఇంతవరకు అమలు కాలేదని, 2011లో అలవెన్స్‌లపై ఐటి మాఫీ ఒప్పందాన్ని కోల్ ఇండియాలో అగ్రిమెంట్ చేస్తే అధికారులు అమలు చేసుకుంటుంటే ప్రభుత్వానికి అనుబంధంగా కొనసాగుతూ కూడా కార్మికులకు ఎందుకు అమలు చేయించలేకపోతున్నారో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఐటీయూగా నల్లబ్యాడ్జీలతో మొదలుపెట్టిన నిరసన కార్యక్రమాలతో పాటు ఇతర సంఘాలు చేసిన నిరసనలతో యాజమాన్యం స్పందించి ఏరియర్స్‌పై యాజమాన్యం ప్రకటన చేసిందన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించే వరకు సింగరేణి నాయకులకు లాభాల గురించి ప్రకటన వస్తుందని తెలుసా అని హెద్దెవా చేశారు. ఇప్పటికైనా ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న సంస్థకు రావాల్సిన బకాయిలను ఇప్పించి, లాభాల వాటా చెల్లింపుపై స్పష్టమైన తేదీని ప్రకటింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, కార్యదర్శి గోదారి భాగ్యరాజ్, గౌరవాధ్యక్షుడు మిడివెల్లి శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, డివిజన్ నాయకులు శ్రీపతి బానేష్, ఫిట్ సెక్రటరీ అజయ్, ఆసంపల్లి అశోక్, పెరుక సదానందం, సంగం రాజయ్య, రాజేశం పాల్గొన్నారు.



సింగరేణి వార్షిక లాభాల్లో వాటాను చెల్లించాలి

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణి వార్షిక లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటాను చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముస్కె సమ్మయ్య, బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం సిహెచ్‌పీలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థకు వచ్చిన వార్షిక లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల్లో వాటా చెల్లించాలని, కోల్ ఇండియాలో అమలవుతున్న హై పవర్ కమిటీ వేతనాలను అమలు చేయాని అన్నారు. జీఓ నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, సింగరేణి యాజమాన్యం జీఓ నెంబర్ 22ను గెజిట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తే ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయలేదన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 9 నుంచి 26 వరకు కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహించిన సమ్మెలో భాగంగా కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో యాజమాన్యం ఆర్ఎల్సీ సమక్షంలో జరిగిన ఒప్పందాలను వెంటనే అమలు పరచాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలైన కాంట్రాక్టు వర్కర్లను పర్మినెంట్ చేయాలని, కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేడు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపీఎఫ్ లెక్కలను సరిచేసి వెంటనే కాంట్రాక్ట్ కార్మికులు అందరికీ సీఎంపీఎఫ్ చిట్టీలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. లేని పక్షంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సాధించిన హక్కులు చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై శ్రీరాంపూర్ సీహెచ్‌పీ నుంచి వివిధ కార్మిక సంఘాలకు చెందిన 35 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. వీరికి నాయకులు కండవాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కాతరాజు ప్రభాకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్‌కే-5 పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగ్ రావు, సీహెచ్‌పీ కార్యదర్శి తిరుపతి, కాంట్రాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ కోశాధికారి పల్లె సత్యనారాయణ పాల్గొన్నారు.

హెచ్‌సీ కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



అకస్మాత్తుగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ కుడిమేత జలపతిరావు ఆయన స్వగ్రామం జైనూర్‌లో గుండెపోటుతో బుధవారం మరణించాడు. భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి రూ. 20వేలు తక్షణ సహాయం కింద అందజేశారు. ప్రభుత్వం నుండి అందే ప్రతి సహాయాన్ని త్వరగా అందజేసేలా కృషి చేస్తానని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్, జైనూరు సీఐ మల్లేష్, ఎస్బీ సీఐ రాణాప్రతాప్, డీసీఆర్‌బీ సీఐ రమేష్, ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, ఆసిఫాబాద్ సీఐ సురేష్ , జైనూర్ ఎస్సై సందీప్, పోలీస్ సంఘం వైస్ ప్రెసిడెంట్ స్వామి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఎత్తుకెళ్లిన దుండగులు

నవ తెలంగాణ-కోటపల్లి



రేషన్ దుకాణం నుంచి బియ్యం ఎత్తుకెళ్లిన ఘటన మండలంలోని కొండంపేట గ్రామంలో చోటు చేసుకుంది. డీలర్ నీల మనోహర్ పంపిణీ అనంతరం దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. బుధవారం షాపుకు వచ్చి చూడగా తాళాలు పగలగొట్టి కనిపించాయి. వెంటనే పోలీసులు, రెవెన్యూ సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించారు. వెంటనే వారు ఘటన స్థలానికి చేరుకోని వివరాలను సేకరించారు. దాదాపు ఏడు క్వింటాళ్ల బియ్యం ఎత్తికెళ్లినట్లు డీలర్ మనోహర్ తెలిపారు. ఆర్ఐ విజయ, ఏఎస్సై పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నల్లని దుస్తులు, పార్లు దండలతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌తో 17 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు నల్లని దుస్తులు ధరించి పార్లు దండాలతో నిరసన తెలిపారు. దీక్షకు టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సదాశివ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ధనరాజ్, మధు మద్దతు తెలిపి రూ. 17వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుకారాం, కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి పవన్, నాయకులు దుర్గం సందీప్, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, ఐఈఆర్పీ అధ్యక్షుడు స్రవంతి, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది భవాని, తిరుమల మమత పాల్గొన్నారు.

వర్చువల్ ద్వారా ఆయుష్మాన్‌భవ పథకం ప్రారంభం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పేదలకు మెరుగైన వైద్యసేవలు, చికిత్సలు అందించేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ పథకాన్ని వర్చువల్ విధానం ద్వారా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని రిమ్స్ మెడికల్ కళాశాలలోని ఎంఈయూ కాన్ఫరెన్స్ హాల్‌లో డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌తో పాటు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది వీక్షించారు. ఆయుష్మాన్ భవ పథకం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య చికిత్సలు అందించనున్న నేపథ్యంలో పథకం విధివిధానాలను వివరించారు. దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ తెలిపారు. క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహారం అందించేందుకు ముందుకు వచ్చిన నిక్షయ మిత్రలకు శాలువతో సత్కరించి అభినందించారు.

18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-పెంబి

18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని డిప్యూటి తహసీల్దార్ లచ్చిరాం అన్నారు. బుధవారం మందపల్లి, కొస్యగుట్ట గ్రామాల్లో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు చేసుకున్న వారు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజాం, సర్పంచ్ సుధాకర్ రాజు, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సుదుల శంకర్, లక్ష్మి, వనమాల పాల్గొన్నారు.

హాజీపూర్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని ఆర్డీఓ రాములు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సతీష్ కుమార్‌తో కలిసి బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదపై చేపడుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో 32 పోలింగ్ కేంద్రాలు, 12449 మంది పురుషులు, 13423మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు గుర్తించనట్లు ఆర్డీఓ తెలిపారు.

టీఎన్‌వి రమణ జీవితం ఆదర్శణీయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కార్మిక నాయకుడు, నవతెలంగాణ అసోసియేట్ ఎడిటర్ టీఎన్ వెంకటరమణ జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శమని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ అన్నారు. టీఎన్‌వి రమణ ప్రథమ వర్ధంతిని బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సమ్మె శిబిరంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసే వారు నిత్యం బతికే ఉంటారని, ఇందులో రమణ ఒక్కరని అన్నారు. సిర్పూరు పేపర్ మిల్లులో ఉద్యోగం చేసిన ఆయన ఉద్యమం కోసం రాజీనామా చేశారని గుర్తు చేశారు. ఆయన స్పూర్తితో అంగన్‌వాడీలు ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, నాయకులు గిరికుమార్, త్రివేణి, వినోద, అరుణ పాల్గొన్నారు.

ప్రభుత్వం రెచ్చగొట్టే వైఖరిని మానుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి



కాసిపెట

నవతెలంగాణ-కాసిపేట

సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం రెచ్చగొట్టే వైఖరిని మానుకోవాలని, వారి పోరాటనికి తాము అండగా ఉంటామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలో మూడవ రోజు కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మెకు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీలు పని చేస్తున్నారని తెలిపారు. 48 సంవత్సరాలుగా ఐసీడీఎస్‌లో పేద ప్రజలకు సేవలందిస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయి అని ఆశించిన కార్మికవర్గానికి నిరాశే ఎదురయిందన్నారు. పని ఒత్తిళ్ల, అధికారుల వేధింపులు, సమయానికి రావాల్సిన సరుకులు రాకపోవడం లాంటి అనేక ఇబ్బందులు వారికి పెరిగిపోతున్నాయన్నారు. తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నాడు చంద్రబాబు హయంలో ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా వెళ్లితే కార్మికులపై గుర్రాలతో తొక్కించి, లాఠీచార్జీ, వాటర్ ట్యాంకర్లతో కొట్టించిన ప్రభుత్వం నేడు ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. ఉద్యోగులు సమ్మెలో ఉంటే, ఇతర రంగాల ఉద్యోగులను తీసుకువచ్చి ఆ సెంటర్లను ఓపెన్ చేసేల ఒత్తిడి చేయడం చర్యలు మానుకోకపోతే ఈ పోరాటాన్ని ప్రజా పోరాటంగా మలిచి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల పార్టీ నాయకులు సిడాం జంగుబాయి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



రెబ్బెన

రెబ్బెన: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. వీని సమ్మెకు కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.ఓదెలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ప్రకటించి కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె ప్రారంభమై మూడు రోజులు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా కవ్వింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే జేఏసీ సంఘాలతో చర్చలు జరిపి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి రాజేశ్వరీ, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రమీళ, బాలమ్మ, శ్యామల, సంధ్య, భారతి పాల్గొన్నారు.

పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

- జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతీ విద్యార్థి తీసుకోవాలని జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్ అన్నారు. రాష్ట్రీయ విద్యాపరిశోధన సంస్థ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్‌లోని ఓల్డ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'చిరుధాన్యాలు నాణ్యమైన ఆహారమా లేక వ్యామోహ ఆహారమా' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లాలోని ఎనిమిది నుండి పదో తరగతి విద్యార్థులు సెమినార్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల పోషక విలువలు శరీరానికి అందేల ఆహారం తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారి భిక్షపతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థులలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి రాష్ట్రస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఎన్నికైన విద్యార్థి జాతీయ స్థాయి సెమినార్‌లో పాల్గొంటారని వివరించారు. జాతీయ స్థాయిలో ఎన్నికైన విద్యార్థికి నెలకు రూ. 4 వేల చొప్పున ఏడాది పాటు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇందులో విశిష్ట పురస్కారం పొందిన విద్యార్థులకు నెలకు రూ. 2 వేల చొప్పున 12 నెలల పాటు అందిస్తారని తెలిపారు. ఉత్తమ విద్యార్థులుగా జాడి రాజేశ్వర్ (తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, సిర్పూరు (టి)) ప్రథమ బహుమతి పొందగా, ఈ విద్యార్థి రాష్ట్ర స్థాయిలో పాల్గొననున్నాడు. నిఖిత (జెడ్పీఎస్ఎస్, జనకాపూర్) ద్వితీయ, మౌనిక (సాంఘీక సంక్షేమ పాఠశాల, బాలికలు, కాగజ్‌నగర్) తృతీయ బహుమతులు సాధించారు. న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు దేవేందర్‌రెడ్డి, బి వెంకటేశం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శస్త్ర చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని చామన్ పల్లి గ్రామనికి చెందిన ఎల్కి ప్రగత్ కుమార్ వెన్ను నొప్పితో నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కృషితో బుధవారం బాధితునికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల ఎల్ఓసీ మంజూరైనట్లు డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్ రెడ్డి తెలిపారు. అనంతరం బాధితునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆపదలో ఉన్న ప్రతీ కుటుంబానికి అండగా నిలబడి వైద్య చికిత్స నిమిత్తం తన వంతు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చామన్‌పల్లి సర్పంచ్ పడిగేల గంగాధర్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జి సురేందర్ రెడ్డి, నాయకులు కేశం రమేష్, రవి, బొమ్మన మధు, రాజేందర్ పాల్గొన్నారు.

పంచాయతీలకు స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు

నవతెలంగాణ-బోథ్

స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ్ 2023 సంవత్సరానికి మండలంలోని కౌట-బి ఉత్తమ గ్రామంగా ఎంపికైంది. బుధవారం ఆదిలాబాద్‌లోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ చేతుల మీదుగా జిల్లా స్థాయి అవార్డును సర్పంచ్ కొంకటి రాధిక గంగాధర్ అందుకున్నారు. వారితో పాటు ఈజీఎస్ ఏపీఓ జగ్దేవ్ రావ్, పంచాయతీ కార్యదర్శిలను సత్కరించి అవార్డును అందించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వాహణ, మరుదొడ్ల వినియోగం, నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, పచ్చదానం తదితర వాటిల్లో మెరుగ్గ ఉండడంతో ఈ అవార్డు వచ్చిందని సర్పంచ్ తెలిపారు.

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ మండలంలోని చాందా(టి), యాపల్‌గూడ గ్రామపంచాయతీలు స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ్ అవార్డు 2023కు ఎంపికయ్యాయి. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ చేతుల మీదగా సర్పంచ్‌లు అవార్డు అందుకున్నారు. గ్రామపంచాయతీలకు అవార్డు రావడం సంతోషంగా ఉందని ఎంపీపీ గంద్రత్ రమేష్ అన్నారు.

సదరం శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో జులై నెలలో నిర్వహించే సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూగ, చెవిటి వారికి ఈ నెల 20న, కంటిచూపుకు సంబంధించి సదరం క్యాంప్ 22న, ఎముకలకు సంబంధించిన సదరం క్యాంప్ 26న, మానసిక వైకల్యానికి సంబంధించి 30న జిల్లా ఆస్పత్రిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెవిలో పువ్వులు పెట్టుకొని అంగన్‌వాడీల నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ డిమాండ్లు పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీఐటీయూ, ఏఐయూటీసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె కొనసాగుతుంది. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకోగా చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమ్మెలో లేని సంఘాలను పిలిచి మంత్రి సత్యవతి రాథోడ్ మంగళవారం చర్చలు జరిపారన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల చెవుల్లో పూలు పెట్టే ప్రయత్నాలు చేస్తుందని ఎద్దేవా చేశారు. మంత్రి జరిపిన చర్చల్లో రెగ్యులరైజేషన్, కనీస వేతనం, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు లాంటి ముఖ్యమైన డిమాండ్లు లేవన్నారు. బతికున్నప్పుడు కావాల్సిన వాటిని విడిచి దహన సంస్కారాలకు రూ. 20000, ఆయాలకు రూ.10,000 నిర్ణయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉపేందర్, సీఐటీయూ జిల్లా నాయకులు అల్లూరి లోకేష్, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు మంజుల, అంజలి, స్వర్ణ, జయ, రమ, వెంకటమ్మ ధనలక్ష్మీ, అంబిక, సూర్యామణి, శోభ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను ప్రభుత్వం విస్మరిస్తుంది



నవతెలంగాణ-జన్నారం

గర్భిణు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలను ప్రభుత్వం విస్మరిస్తుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్‌వాడీలు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదన్నారు. వారికి మద్దతుగా ఐద్వా ఉంటుందన్నారు. వెంటనే వారికి క్రమబద్ధికరించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఫూలే ఫొటో ధ్వంసం కేసులో ఒకరి రిమాండ్



నవ తెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే చౌక్‌లో గల పూలే ఫొటోను ధ్వంసం చేసి చెత్తలో వేసిన కేసులో ఒకరిని రిమాండ్‌కు తరలించినట్లు ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం పూలే ఫోటోను ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కాంబ్లే బాలాజీ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఎస్సై సునీల్ దర్యాప్తు చేపట్టిన పోలీసులు మోతెవార్ అక్షయ్‌ను నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశారు. బుధవారం అరెస్టు చేసిన నిందితుడుని రిమాండ్‌కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు.

మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే

నవతెలంగాణ-హాజీపూర్

రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వామేనని ఎమ్మెల్యే దివాకర్ రావు ధీమావ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ సర్పంచ్, ఎంపీటీసీ, ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.సంక్షేమ పథకాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు నయింపాషా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జీవన్‌రావ్, యూత్ అధ్యక్షుడు దొమ్మటీ బాపు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పర్యటన



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలో ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి వెంకటేశ్వర్‌రెడ్డి బెల్లంపల్లి జీఎం రవి ప్రసాద్‌తో కలిసి పర్యటించారు. ఖైరిగూడ ఓసీపిని సందర్శించి ఉత్పత్తి, ఉత్పాదకత, సివిల్ సమస్యలపై సమీక్షించారు. వేస్ట్ వ్యూ పాయింట్ నుండి ఖైరిగూడ ఓసీ పని స్థలాలను వీక్షించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు, సిబ్బందికి మార్గానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పీఓఎస్ సత్యనారాయణ, ఖైరిగూడ మేనేజర్ ప్రవీన్ పాంటింగ్, ఎస్‌కె ఆఫీసర్ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పెండ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-బోథ్

మండలంలోని కరత్వడ గ్రామానికి చెందిన దేశం మహేష్(28) మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెండ్లి కాక రెండు నెలల నుంచి మానసిక క్షోభకు గురవుతున్నాడు. బుధవారం చేనులో పురుగులమందు తాగాడు. కుటుంబీకులు బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి రిమ్స్‌కు తరలించారు. అయినా ఫలితం లేకపోయింది. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ రాము ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోలో తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

చింతలమానేపల్లి : నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. తక్కువ ధరకు కొనుగోళు చేసి మహారాష్ట్రకు తరలించి లాభాలను ఆర్జిస్తున్నారు. బుధవారం అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ అధికారులకు అందిన సమాచారం మేరకు మండలంలోని కర్జెళ్ళి గ్రామం నుండి మహారాష్ట్రలోని అహెరికి ఆటోలో తరలిస్తున్న బియ్యాన్ని దిందా గ్రామానికి వెళ్లే దారిలో తణిఖీలు చేపట్టి పటుకున్నారు. కర్జెళ్ళి గ్రామానికి చెందిన డోకే. మల్లేష్, చౌదరి రవి ఆటోలో మూడు క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యం ఉన్నట్లు అధికారులు గర్తించారు. పట్టుకున్న ఆటోతో తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. బియ్యం పట్టుకున్న వారిలో టాస్క్‌ఫోర్స్ ఎస్సై సందీప్ కుమార్, ఏఎస్సై యాదవ్, సిబ్బంది మధు, రమేష్, సంజీవ్ పాల్గొన్నారు.

విజయభేరి మహాసభను విజయవంతం చేయాలి

తాండూర్: ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మహేశ్వరంలో నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా కోరారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జైన సాంబయ్య, చాంద్ భాషా, నగేష్, విలాస్, భీమయ్య, రంగయ్య, బియ్యాల నరేందర్, అయ్యూబ్, అఖిల్, రియాజ్ పాల్గొన్నారు.

విజయవంతంగా పథకాల అమలు

- ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్‌రాజ్ పీఎస్



ఆదిలాబాద్‌టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు పరుస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర సెక్రెటేరియట్ సర్వీస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ముందుగా అసిస్టెంట్ సెక్షన్ అధికారులు గ్రామాల క్షేత్ర పర్యటనలో అధ్యయనం చేసిన అంశాలను సమావేశంలో వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర సెక్రెటేరియట్ సర్వీస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులు ఫౌండేషన్ శిక్షణలో భాగంగా జిల్లాకు వచ్చారన్నారు. శిక్షణ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి ఇచ్చోడ మండలం జామిడి, జైనథ్ మండలం పిప్పర్‌వాడ, నేరడిగొండ మండలం తేజపూర్‌లో ఈనెల 9 నుండి 14 వరకు వివిధ ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలపై అధ్యయనం చేస్తారన్నారు. గ్రామీణ ప్రజల జీవన విధానం, జీవనోపాధి, ఆర్థిక, నిర్దిష్ట లక్ష్యాలు, గ్రామ స్థాయి సంస్థల పనితీరు, విద్య, వైద్యం, మిషన్ భగీరథ, పల్లెప్రగతి, రైతుబంధు, రైతు భీమా, ఆసరా ఫించన్లు, ధరణి, దళితబంధు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలును అధ్యయనం చేస్తారని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ రాథోడ్ రాజేశ్వర్, కోఆర్డినేటర్ ప్రభాకర్, శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా ఉంటాం : దుర్గం భాస్కర్

నవతెలంగాణ-చెన్నూర్



మండలంలోని బావురావ్‌పేట శివారు ప్రభుత్వ అసైండ్ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలను టీపీపీసీ ప్రధానకార్యదర్శి దుర్గం భాస్కర్ పరామర్శించారు. ఈ సందర్భంగా దుర్గం భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ అసైండ్ భూమిలో పేద ప్రజలు, సొంత ఇల్లు లేక గుడిసెలు వేసుకుంటే కేసీఆర్, దత్త పుత్రుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ అండతో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం చేస్తున్నారన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. పేదలపై దౌర్జన్యానికి పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలూరి సంపత్, చెన్నూరి రాజేష్, భాస్కర్, చిప్పకుర్తి శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బోడంకి చందు, పట్టణ కార్యదర్శి ఎండి అవేజ్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే ప్రేమ్‌కుమార్, నాయకులు నరేష్, దేవేందర్, ప్రసాద్, అభిరామ్, సురేందర్ పాల్గొన్నారు.

బుచ్చయ్యపల్లి రహదారిని వెంటనే నిర్మించాలి

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామపంచాయతీ నుంచి మందమర్రి వెళ్లే రహదారిని వెంటనే నిర్మించాలిని బీజేపీ బెల్లంపల్లి మండల అధ్యక్షుడు గజెల్లి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం బుచ్చయ్యపల్లి రోడ్డు పరిస్థితులను పరిశీలించిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే 2018 ఎన్నికలకు ముందు బుచ్చయ్యపల్లి ప్రజలకు హామీ ఇచ్చాడని తెలిపారు. ఎన్నికల్లో గెలిచి 5 సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీని నెరవేర్చలేదని విమర్శించారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి మంత్రి కేటీఆర్ వచ్చినప్పుడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినప్పుడు బుచ్చయ్యపల్లి రహదారికి కూడా చేయడం జరిగిందని, శంకుస్థాపనలు శిలాఫలకాలకే పరిమితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బుచ్చయ్యపల్లి రహాదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

చెన్నూర్ టికెట్ మాదిగలకి కేటాయించాలి



మందమర్రి: చెన్నూరు అసెంబ్లీ టికెట్‌ను మాదిగలకే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్, జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో 43వేలపైగా ఓటర్లు మాదిగ కులానికి వారే ఉన్నారన్నారు. మాలలకు కేటాయిస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీలకు రిజర్వేషన్ ఉన్న నియోజకర్గంలో మాదిగలకే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి సారంగం, సీనియర్ నాయకులు పెర్క నర్సయ్య, చిలుముల రాజ్ కుమార్, ఆయిందాల సదయ్య, బచ్చలి కిషోర్, బెడ్డల అజయ్, కాంపెల్లి చందు, ఎంఎస్ఎఫ్ అధ్యక్షురాలు గోగర్ల రమ్య, సంకల్పిత, కావ్య అక్షయ, శ్యామల, ప్రియ, అక్షిర, సౌజన్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు(సివిల్ అసిస్టెంట్ సర్జన్)లుగా పని చేసేందుకు ఎంబీబీఎస్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి తుకారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగి అర్హత ఉన్న వారు ఈనెల 23వ తేదీలోపు జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయంలోని ఎఫ్ 25 బ్లాక్‌లో గల ప్రత్యక కేంద్రాల్లో దరఖాస్తు సమర్పించాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం అధికారిక వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఆసిఫాబాద్. తెలంగాణ. జీఓవీ.ఇన్‌ను సంప్రదించాలని సూచించారు.

పేకాట ఆడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దీకొండ రమేష్ అన్నారు. బుధవారం పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పారిగాం గ్రామంలో తనిఖీలు నిర్వహించి పేకాట ఆడుతున్న 16 మంది పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.16,200 నగదును స్వాదీనం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. పేకాట ఆడుతున్న తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

15న 21 కేంద్రాల్లో టెట్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఈ నెల 15న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించనున్నట్లు డీఈవో అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో పేపర్ 1కు 21 కేంద్రాలు, పేపర్ 2కు 10 కేంద్రాలు ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. హాల్ టికెట్ పైన ఫోటో కానీ, సంతకం కానీ తప్పులు ఉన్నట్లయితే గెజిటెడ్ అధికారిచే ధృవీకరణ చేయించుకొని, జిల్లా విద్యాధికారితో అటేస్టేషన్ చేయించుకోవాలన్నారు.

మండల సమీక్ష సమావేశం

నవతెలంగాణ-భీమారం

మండల వారాంతపు సమావేశంలో బాగంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ అధ్యక్షతన సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ డీఆర్డీఓ దత్తరావు పాల్గొని వారాంతరంలో మండలంలోని గ్రామ పంచాయితీల వారిగా నిర్వహించిన హర్టికల్చర్ ప్రోగ్రాం, ఉపాధి హామి కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్యం, దోమల వ్యాప్తి నివారణ వంటి సీజనల్ కర్తవ్యాలపై ప్రత్యే దృష్టి కేంద్రించాలని పంచాయితీ కార్యదర్శులను ఆధేశించారు. కార్యక్రమంలో ఐఈసీ నోడల్ సదానందం పాల్గొన్నారు.

నేడు పీస్ కమిటీ సభ్యుల సమావేశం

నవతెలంగాణ-జైపూర్

గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులతో గురువారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎస్సై ఉపేందర్ రావు పేర్కొన్నారు. మండల పరిధిలో వినాయక మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు హజరు కావాలని కోరారు.